అభివృద్ధి పనులు పరిశీలన

మల్లాపూర్ డివిజన్లో కార్పొరేటర్దేవేందర్ రెడ్డితో కలిసి అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న జడ్సీహేమంత్ కేశవ్ పాటిల్

మల్లాపూర్, మార్చి 18:డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో రూ. 48లక్షలతో ఎఫ్సీఐరోడ్, గుల్మోహర్ గార్డెన్ జీ బ్లాక్ రోడ్డులో స్టార్మ్ వాటర్ డ్రైన్, రిస్టోరేషన్ పనులు, రూ.50 లక్షలతో ఓల్డ్ మల్లాపూర్లో సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్, ఇంజినీరింగ్ అధికారులు ఈఈ నాగేందర్, డీఈ రూపా, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు,భిక్షపతి, స్థానిక నాయకులు వాసుగౌడ్, ఫైళ్ల ప్రవీణ్, ఉస్మాన్, ఫాతిమారెడ్డి, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, రఘు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న కార్పొరేటర్ ప్రభుదాస్

మల్లాపూర్, మార్చి 18: పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కార్పొరేటర్ జర్రిపోతుల ప్రభుదాస్ సూచించారు. మంగళవారం మీర్పేట్ హెచ్బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు జానకి కుమారి, శాంత భాయ్, అరుణ దేవి, మాధవి, దేవి, సరిత, కృష్ణమూర్తి, పద్మ, కవిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పీర్జాదిగూడ మార్చి 18:చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం...బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని బొడ్రాయి వద్ద ఈనెల 13న ఉదయం గుర్తుతెలియని వ్యక్తి అపస్మార్క స్థితిలో పడి ఉండగా గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆ వ్యక్తిని వెంటనే చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు.చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడి వయసు సుమారు 30-35 సంవత్సరాలు ఉంటుందని, మెరూన్ రంగు బనీన్, మెరూన్ రంగు షర్ట్ నీలం రంగు ప్యాంట్ ధరించి ఉన్నట్లు తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

హబ్సిగూడ డివిజన్లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్,మార్చి18:ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. హబ్సిగూడ డివిజన్ పరిధిలోని స్ట్రీట్ నంబర్ 1లో రూ.28 లక్షలతో సీసీ రోడ్డు నిర్మా ణ పనులను మంగళవారం కార్పొరేటర్ చేతన హరీశ్తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ బివి చారి, జైనవీన్, సోమిరెడ్డి , లింగా నాయక్, రవి నాయక్, అజిత్ రెడ్డి, పాల్గొన్నారు.

ఉద్యమకారుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడండి

కాప్రా: తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి సైనిక్పురిలోని ఆయ న నివాసంలో ఉద్యమకారుల ఫోరం మీడియా ప్రతినిధులు మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం, పింఛన్ మంజూరు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీలు ఇచ్చారని, అది ఇంతవరకు ప్రారంభం కాలేదని, దీనిపై అసెంబ్లీలో మాట్లాడాలని ఎమ్మెల్యేని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మీడియా విభాగం ప్రతినిధులు తాడూరి గగన్ కుమా ర్, దాసారం శ్రీనివాస్, కిరణ్ కుమార్, కీర్తి శ్రీనివాస్, బొర్రా రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

రామంతపూర్: హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెంకట్రెడ్డినగర్కు చెందిన వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ సీఎంఆర్ఎఫ్కు దరఖాస్తు చేసుకున్నారు. సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన ఎల్ఓసిని మంగళవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అతని ఇంటికి వెళ్లి 2 లక్షల 50 వేల చెక్కును బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చేతన హరీశ్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి ,సీనియర్ నాయకులు సోమిరెడ్డి, డాక్టర్ బి.వి చారి, మాజీ కౌన్సిలర్ , పతిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు

కలెక్టరేట్,మార్చి18: అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అంగన్ వాడీ యునియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి అన్నారు. కలెక్టరేట్ వద్ద మంగళ వారం అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు 2వ రోజు నిర్వహిస్తున్న ధర్నాకు ముఖ్య అతిథిగా అమె విచ్చేశారు.

ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడు తూ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు వెంటనే జీతాలు పెంచాలని, బడ్జెట్లో నిధులు కేటా యించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్కు వినతిపత్రం అందజేయడానికి వెళు తున్న సీఐటీయూ, అంగన్ వాడీ యునియన్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి శామీర్ పేట్ పోలీస్ స్టేషన్కు తరలించారు.

ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.సునీత, బి. శోభా రాణి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ అశోక్, నాయకులు కిష్టప్ప జి. శ్రీనివాసులు, ఎన్. శ్రీనివాస్ , బి. లింగస్వామి, జ.వెంకన్న ,పి.గణేశ్ చంద్రశేఖర్, ఉన్ని కృష్ణ అంగన్వాడీ యూనియన్ నాయకురాలు శివరాణి శైలజ రమాదేవి భాగ్య భాగ్యరేఖ, టీచర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థులు సాంకేతికంగా ప్రతిభ చూపాలి

టెక్ ఫెస్ట్లోబ్యాటరీ ప్రాజెక్టును ప్రదర్శిస్తున్న పాలిటెక్నిక్ విద్యార్థులు.

రామంతాపూర్,మార్చి 18 : రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం సృజన టెక్ఫెస్ట్ 2025 రాష్ట్రస్థాయి సాంకేతిక ఉత్సవాన్ని నిర్వహించారు. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాల్లో రాష్ట్రంలోని పలుపాలిటెక్నిక్ కళాశాలలనుంచి11 వర్కింగ్ మోడల్స్ పోటీ పడ్డాయి. ఈ పోటీల్లో మాస బ్ టాంక్ చెందిన సోలార్ పవర్ప్రాజెక్టు ప్రథమ బహుమతి,ప్రభుత్వ మోడల్ పాలిటెక్నిక్ రెసిడెన్సియల్ గజ్వేల్కు చెందిన మోడల్ 360 డిగ్రీ ఫైర్ ఫైటర్ ద్వితీయ బహుమతి అందుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హైదారాబాద్ సాంకేతిక విద్యా శాఖ జాయింట్ సెక్రటరీ బి. శ్రీనివాస్ హాజరై ప్రథమ బహుమతి విజేతకు రూ.25 వేలు, ద్వితీయ బహుమతి విజేత రూ.18 వేలు, ప్రథమ విజేత ప్రాజెక్టు గైడ్ రూ.5వేలు, ద్వితీయ బహుమతి గైడ్కు రూ.3 వేలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వినయ్ కుమార్, కోర్డినేటర్ వినోద్కుమార్,అసిస్టెంట్ కోఆర్డినేటర్ కె. ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్కు ఆశకార్యకర్తల వినతి

తహసీల్దార్ వెంకట నర్సింహారెడ్డి వినతి పత్రం అందజేస్తున్న ఆశ కార్యకర్తలు

శామీర్పేట,మార్చి18: ఆశకార్యకర్తల హక్కుల సాధనకు చేస్తున్న కార్యక్రమాలకు అనుమతులు మంజూరు చేయాలని ఆశ కార్యకర్తలు కోరారు. ఈ మేరకు మూడుచింతలపల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. తుర్కపల్లిలోని పీహెచ్పీ కార్యాలయంలో శామీర్పేట మండల ఆశ కార్యకర్తలు సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17న ఎల్సీడీసీ సర్వేను 24 తర్వాత కొనసాగించేందుకు అనుమతులివ్వాలని కోరారు. కార్యక్రమంలో పద్మ, కవిత, మంజూల, జ్యోతి, బాలమణి, పెంటమ్మ, లలిత, ప్రమీళ, మాధవి, మమత, చిట్టమ్మ, స్వప్న, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మల్రి రాజశేఖర్ రెడ్డి

డంపింగ్ యార్డును తొలగించాలి

మల్కాజిగిరి,మార్చి 18: మచ్చబొల్లారం డివిజన్లోని శ్మశానవాటికలో అక్రమంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలని కోరుతూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. కొన్ని రోజులుగా స్థానికులు డంపింగ్ యార్డు ను తొలగించాలని జేఏసీగా ఏర్పాటై బల్దియాతో పోరాటం చేస్తున్నామని వినతి పత్రంలో పొందుపరిచారు. రెండు రోజులుగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్రెడ్డి ఎండలో చెత్త కుప్పలపై కూర్చుని ధర్నా నిర్వహించారు.కాలుష్యం నుంచి ప్రజలను పర్యావరణాన్ని కాపాడాలని,తుర్కపల్లిలో ఆర్యూబీ నిర్మాణానికి ఐదు గుంటల ప్రభుత్వ స్థలాన్ని రైల్వే శాఖకు కేటాయించాలని కోరారు.

వార్డుల్లో పరిశుభ్రతకు చర్యలు

పోచారం,మార్చి18: పోచారం మున్సిపాలిటీని వార్డుల్లో పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ వీరారెడ్డి తెలిపారు.మున్సిపాలిటీ పరిశుభ్రత పై ఆయన మంగళవారం మాట్లాడారు.వార్డులలో సిబ్బంది చెత్తను తొలగించే కార్యక్రమాలను విధిగా ఎప్పటి కప్పుడు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఇండ్ల నుంచి వచ్చే చెత్తను బయట రోడ్లపై పడేయకుండా మున్సిపాలిటీ వాహనానికి అందించాలని కోరారు. ఈనెల 31వరకు ప్రజలు చెల్లించాల్సిన పన్నులను చెల్లించాలని కమిషర్ కోరారు.

గురుకుల్ విద్యాలయాన్ని పరిరక్షించాలి



ఘట్కేసర్ పోస్టాఫీస్ నుంచి ఉత్తరాలను పోస్ట్ చేస్తున్న పూర్వ విద్యార్థులు

ఘట్కేసర్, మార్చి18: సేవ్ గురుకుల్ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బీఆర్ ఎస్ నాయకులు నర్రి కాశయ్య కోరారు. ఘట్కేసర్ పట్టణంలోని గురుకుల్ విద్యాలయానికి పూర్వ వైభవం కల్పించాలని చేపట్టిన సేవ్ గురుకుల్ ఉద్యమానికి మద్దతుగా మంగళవారం ముఖ్య మంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలకు ఉత్తరాలు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరి యాదవ్, పూర్వ విద్యార్థులు రమేశ్ యాదవ్, ప్రేమ్ కుమార్, రాజరాజు, వీరేంద్ర యాదవ్, ప్రసన్న, శివరాత్రి సురేశ్, ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణ పనులను చేపడతాం

రామంతాపూర్,మార్చి18:హరిహర క్షేత్రం శ్రీ చిలుకేశ్వర ఆంజనేయ స్వామి, శ్రీ గాయత్రీఆలయం,చిల్కానగర్ శివాలయం పునర్ని ర్మాణం పనుల్లో భాగంగా ముఖ్యమైన మొదటి అంతస్తు స్లాబ్ త్వరలో వేస్తామని బీ ఆర్ ఎస్ నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు.మంగళవారం నిర్మాణం పనులను ఎమ్మెల్యే అనుచరుడు వంశీతో కలిసి పరిశీలించారు.స్లాబ్ నిర్మాణంకోసం అవసరమైన రెడీమిక్స్ కాంక్రీట్ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. అలాగే స్లాబ్ కోసంఅవసరమైన స్టీల్ను చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ఇస్తామని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కృష్ణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మేడ్చల్ మున్సిపాలిటీలో పారిశుధ్యం అస్తవ్యస్థం

మేడ్చల్లోని మూడో వార్డులో రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త

మేడ్చల్, మార్చి 18: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు లో పారిశుధ్య పరిస్థితి దారుణంగా ఉంది. రోడ్డు పక్కన ఎక్కడ పడితే అక్కడ చెత్త ఉన్నా అధికారులు చర్యలు తీసుకోవ డం లేదు. వార్డులో రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తతో ప్రజలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పేరుకుపోయిన చెత్త కారణంగా దోమలు పెరిగిపోయి ఇబ్బంది పడా ల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

ఇరు వర్గాలపై కేసు నమోదు

మేడ్చల్, మార్చి 18: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్ నుంచి రావల్ కోల్ చౌరస్తా వరకు కొత్తగా ఏర్పాటు చేస్తున్న 11కేవీ విద్యుత్ లైన్ పనులు నిర్వహిస్తుండగా కార్మికుడు విద్యుదా ఘాతానికి గురి కావడం, పరిస్థితిని ఆరా తీసేందుకు వెళ్లిన లైన్మెన్పై దాడి చేసిన ఘటనలకు సంబంధించి ఇరువర్గాలపై కేసు పోలీసులు కేసు నమోదు చేశారు. కార్మికుడు రమేశ్(25) సోమవారం 11కేవీ విద్యుత్ లైన్ పనులు నిర్వహిస్తుండగా విద్యుదాఘానికి గురై, తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని తోటి కార్మికులు మేడ్చల్లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. విషయాన్ని తెలుసుకున్న రమేశ్ భార్య స్రవంతి జరిగిన ఘటన గురించి ఆరా తీశారు. రమేశ్ విద్యుదాఘానికి గురి కావడానికి విద్యుత్ శాఖ ఏడీ, ఏఈ, లైన్మెన్, కాంట్రాక్టర్ రవిశంకర్, సూపర్వైజర్లు భరత్, చందు ఎల్సీ తీసుకోవడంలో నిర్లక్ష్యం, సరియైన పరికరాలను అందించకపోవడం వల్లే కారణమని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. రమేశ్ విద్యుదాఘానికి గురైన విషయాన్ని ఏఈ సూచన మేరకు తెలుసుకునేందుకు ఘటనా స్థలానికి వెళ్లిన లైన్మెన్ మాధవ రెడ్డిపై సూపర్వైజర్ చందుతో పాటు మరికొంత మంది దాడి చేశారు. ఈ ఘటనలో మాధవ రెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. మాధవ రెడ్డిపై దాడి చేసిన చందుతో పాటు అందరిపై చర్య తీసుకోవాని మాధవ రెడ్డి భార్య సుమదేవి పోలీసులు ఫిర్యాదు చేశారు. ఇరు వర్గాల కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ సత్యనారాయణ తెలిపారు.

కంకర పోశారు.. బీటీ వేయడం మరిచారు

పోచారం మున్సిపాలిటీ యంనంపేట్ వద్ద రోడ్డు విస్తరణలో భాగంగా కంకర వేసి వదిలేసిన రోడ్డు పరిస్థితి

- దుమ్ము, కంకర రాళ్లతో కిందపడుతున్న వాహనదారులు
- పత్తాలేని కాంట్రాక్టర్, పట్టించుకోని అధికారులు

పోచారం,మార్చి18: రోడ్డు విస్తరణలో భాగం కంకర పోశారు. బీటీ వేయడం మరిచిపోయారు. దాదాపు నెల రోజులు కావస్తున్నా, బీటీ వేయడకపోవడంతో వాహనదారులు దుమ్ము,కంకర రాళ్ళతో వాహనాలు కింద పడిపోయి గాయాలకు గురవుతున్నారు. నాగారం మున్సిపాలిటీ చర్లపల్లి రైల్వే టెర్మినల్ నుంచి,ఇటు రాంపల్లి చౌరస్తా నుంచి పోచారం మున్సిపాలిటీ యంనంపేట్ మీదుగా వరంగల్ హైవే వరకు రోడ్డు విస్తరణ చేసి కొత్తరోడ్డును నిర్మిస్తున్నారు. ఈ పనులు రెండు నెలలుగా కొనసాగుతున్నాయి. పోచా రం మున్సిపాలిటీ ఇస్మాయిల్ఖాన్గూడ, యంనంపేట్ పరిధి వరకు వచ్చాయి. రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్ సిమెంట్ కలిపిన కంకర పరిచి వదిలేశాడు. దీంతో పోచారం మున్సిపాలిటీ యంనంపేట్ నుంచి ఇస్మాయిల్ఖాన్గూడ, చర్ల పల్లి, రాం పల్లి,ఈసీఐఎల్,కుశాయిగూడ వెళ్లే వాహనదారులు సిమెంట్ దు మ్ము, కంకర రాళ్ళ ఉండడంతో వాహనాలు స్లిప్ అవుతూ ప్రమాదాలకు గురువుతున్నారు. సిమెంట్ పౌడర్,కంకర వేసిన రోడ్డు పై ఎప్పటి కప్పుడు నీళ్ళు చల్లుతూ దుమ్ము లేకుండా జాగ్రత్తలు తీసుకొని రోడ్డు నిర్మించాల్సి ఉండగా, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డు నిర్మాణ పనులు ఎక్కడకక్కడ వదిలేశారు. ఈ పరిస్థితిని చక్కబెట్టాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.

రోడ్డు పై అక్కడక్కడ నిర్మిస్తున్న కల్వర్టులను సగం వరకు ఏర్పాటు చేసి వదిలేశారు. రోడ్డుకు రెండు వైపులా ఉన్న నీటి సరఫరా పైప్లైన్లు,డ్రైనేజీ కాలువలలు రోడ్డుపై అసంపూర్తిగా దర్శనం ఇస్తున్నాయి. సంబంధిత అధికారులు పట్టించుకొని ఈ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేసి ఈ ప్రాంత వాహన దారుల ఇబ్బందులను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఏఎంసీ డైరెక్టర్గా యాష్కి విమల

విమలకు నియమకపత్రం అందజేస్తున్న చైర్మన్ నర్సింహులు యాదవ్

శామీర్పేట, మార్చి 18 : వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా పొన్నాల్ గ్రామానికి చెందిన యాష్కి విమలమ్మను నియమిస్తూ ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలుయాదవ్ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు రాంబాబు, నరేశ్గౌడ్ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

అన్నపూర్ణకాలనీలో నూతన ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జె. ప్రభుదాస్

మల్లాపూర్, మార్చి 18: కాలనీవాసులు లోఓల్టేజ్తో ఇబ్బందులు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ జెర్రి పోతుల ప్రభుదాస్ అన్నారు. మీర్పేట్ హెచ్బీకాలని డివిజన్ అన్నపూర్ణ కాలనీలో ఆయన విద్యుత్ అధికారులతో కలిసి మంగళవారం నూతనట్రాన్స్ఫార్మర్ను(ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈ నాగరాజు, కాలనీ అధ్యక్షుడు నర్సింహ గౌడ్, సంజయ్నాయక్, డి.ఎ ప్రసాద్, యూసుఫ్భాయ్, రాజమల్లు రాజలింగం, శంకర్గౌడ్, ప్రేమ్సాగర్, సదానంద్, రిజ్వాన్కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పవర్బోర్ పనులు పరిశీలన

మల్కాజిగిరి, మార్చి18:ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశానుసారం ఓల్డ్ మల్కాజిగిరి గాంధీపార్కులో నూతన పవర్ బోర్ మంజూరు చేయడం జరిగిందని మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ జగదీష్గౌడ్ తెలిపారు. మంగళవారం స్థానికులతో కలిసి జరుగుతున్న పవర్బోరు పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు మనెమ్మ, సువర్ణ, రాధిక, శోభ, అనురాధ, లలిత, వసంత, కృష్ణవేణి, పద్మ, కేతన, నాగమణి, భాగ్యం, పండరి, నర్సింహ, సుదర్శన్ గౌడ్, మల్లేశం, శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పవర్బోరు పనులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ జగదీష్గౌడ్

ముగ్గురు యువతులు అదృశ్యం

తన్మయి(ఫైల్), మారియమ్మ(ఫైల్) సోఫియా(ఫైల్)

జవహర్నగర్,మార్చి 18: హాల్టికెట్ కోసమని ఇంటి నుంచి పాఠశాలకు వెళ్లిన యువ తి అదృశ్యమైంది. ఈ ఘటన జవహర్నగర్ పోలీస్స్టేషన్ పరిధిఅంబేద్కర్ నగర్లో చోటుచేసుకుంది. ఎస్హెచ్వో సైదయ్య కథనం ప్రకారం... పాలపర్తి నయోమి భర్త ఇస్రాయె ల్, కుమార్తె సోఫియాతో కలిసి నివసిస్తున్నారు. సోఫియా దమ్మాయిగూడలోని ప్రభు త్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతుంది. ఈనెల 17న హాల్ టికెట్ తీసుకొనేందుకు పాఠశాలకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్ళి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో సోఫియా(19) ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేర కు కుటుంబసభ్యులు మంగళవారం పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సూపర్ మార్కెట్ వెళ్లి..

సూపర్ మార్కెట్లో పనికోసమని ఇంటి నుంచి బయటకు వెళ్ళిన మహిళ అదృశ్యమైంది. ఈ సంఘటన జవహర్నగర్ పోలీస్స్టేషన్ పరిధి యాప్రాల్లో చోటుచేసుకుంది. యాప్రాల్ ప్రాంతంలో అలుకాపతి మారియమ్మ, భర్త నితీశ్తో కలిసి నివసిస్తున్నారు. మారియమ్మ (23)ఓ సూపర్ మార్కెట్లో పనిచేస్తు జీవనం సాగిస్తున్నారు. ఈనెల 17న సూపర్ మార్కెట్లో పనికోసమని ఇంటి నుంచి బయలు దేరిన మారియమ్మ తిరిగి రాలేదు. దీంతో ఆమె ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు మంగళవారం పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటర్వ్యూకు వెళ్ళి..

ఇంటర్వ్యూకు వెళ్ళి న మహిళ అదృశ్యమైంది. ఈ ఘటన జవహర్నగర్ పోలీస్ స్టేషన్ పరిధి దమ్మాయిగూడలో చోటు చేసుకుంది. దమ్మాయిగూడ ప్రాంతంలో పోట్ల వెంకటేష్, భర్య తన్మయితో కలిసి నివసస్తున్నాడు. ఈనెల 17న తన్మయి ఓ కంపెనీలో ఇంటర్వ్యూకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్ళి ఇంత వరకు తిరిగిరాలేదు. దీంతో తన్మయి(25) ఆచూకీ కోసం వెతికినా సమా చారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు మంగళవారం పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడిపై బ్లేడ్తో దాడి

మల్కాజిగిరి, మార్చి 18: యువకునిపై ముగ్గురు దాడి చేసిన సంఘటన మల్కాజిగిరి పోలీస్స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సునీల్ కథనం ప్రకారం.. ఏకల్యనగర్కు చెందిన వేణుగోపాల్ కుమారుడు కే. దినేష్తన స్నేహితుడు వినయ్తో కలిసి సోమవారం రాత్రి కారులో వెళ్తున్నారు. గౌతంనగర్లోని వీరి స్నేహిడుడు డీ.దినేష్ ఇంటి వద్ద మూలమలుపు వద్ద గుర్తు తెలియని వ్యక్తి ఎదురుగా వచ్చి అకస్మాత్తుగా మలుపు తిప్పుకుని వెళ్లాడు. దగ్గరలో ఉన్న ఆటోతో పాటు తన కుమారునితో వచ్చి వీరితో మాట్లాడి వెళ్లారు. డీ.దినేష్ ఇంట్లో స్నేహితునితో మాట్లాడుతుండగా ఆటో డ్రైవర్తో పాటు మరో పది మంది డీ.దినేష్ ఇంటికి వచ్చి గొడవ పడ్డారు. గొడవలో ఆటో డ్రైవర్తో వచ్చిన వారు వీరిని కొట్టి బ్లేడ్తో గాయపరిచి పరారైనారు. గాయాలైన కే.దినేష్న్ను చికిత్స కోసం దవాఖానకు తరలించారు. దినేశ్ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కీసరలోని వీధి దీపాలు, నీటి వసతిని కల్పించండి

కీసర, మార్చి 18: దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధి కీసర వార్డు కార్యాలయంలో వీధి దీపాలు, నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నామని దమ్మాయిగూడ మున్సిపాల్టీ కమిషనర్ నాగమణికి జిల్లా కాంగ్రెస్ నేత రామిడి విజయ్కుమార్రెడ్డి మంగళవారం ఫిర్యాదు చేశారు. కమిషనర్ స్పందించి కీసరలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.

మూగజీవులను కాపాడాల్సిన బాధ్యత అందరిది

రామంతాపూర్ ,మార్చి 18: మూగజీవులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉం దని చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ అన్నారు. మంగళవారం ఎల్బీనగర్ జోన్ వెటర్నరీ ఆఫీసర్గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావును కలిసి శాలువాతో సన్మానించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు, సిబ్బందితో కలిసి ప్రతి సంవత్సరం జీహెచ్ఎంసీఆధ్వర్యంలో మూగ జం తువులకు చిల్కానగర్ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్, కల్యాణ్పురికాలనీ, నార్త్ కల్యాణపురి,బీరప్ప గడ్డ ప్రాంతంలోని బీరప్ప గడ్డ వెల్ఫేర్ అసోసియేషన్, బీరప్పగడ్డలోని సౌత్ ప్రశాంత్ నగర్, ధర్మపురి కాలనీ ,సాయి